గుండెపోటుతో మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వర్‌రావు మృతి

కోటేశ్వర్‌రావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు (ఫైల్)

నివాళులర్పించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 27 : మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు(54) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి 11 గంటల సమయంలో కోటేశ్వర్‌రావుకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడడంతో కుటుంబసభ్యులు, మిత్రుల సహకారంతో పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రికి వెళ్లేలోగానే ఆయన మృతి చెందారు. మృతదేహాన్ని బంగారుగడ్డలోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. మృతుడి భార్య చైతన్య బంగారుగడ్డ కౌన్సిలర్‌గా ఉన్నారు.

ప్రముఖుల సంతాపం

మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు మృతికి పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ బంగారుగడ్డకు వెళ్లి కోటేశ్వర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో కౌన్సిలర్ కోటేశ్వర్‌రావు, నాయకులు కరుణాకర్‌రెడ్డి, నల్లమోతు చైతన్య, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి ఉన్నారు. అమెరికాలో ఉన్న కోటేశ్వర్‌రావు కూతురు రావాల్సి ఉండడంతో గురువారం ఉదయం 9గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

ప్రజా పాలన సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ : అంబేద్కర్ భవన్‌లో జరిగిన ప్రజా పాలన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

దేవరకొండ, డిసెంబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రజా పాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించాలన్నారు. ప్రజలు అధికంగా వస్తే అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ఎంపీడీఓ శర్మ, డీఎస్పీ గిరిబాలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి : ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ : అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం మిర్యాలగూడ రైతువేదికలో ప్రజాపాలనపై నియోజకవర్గ పరిధిలోని అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి సంక్షేమ పథకాలకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. సమావేశంలో డీఎస్పీ వెంకటగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, డిసెంబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత అధికారులదే అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నకిరేకల్‌లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ప్రజాపాలన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామసభలలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని, అర్హులను గుర్తించే ప్రక్రియను అధికారులు పారదర్శకంగా చేపడతారన్నారు. ఈ గ్రామ సభల్లో 5 గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, అధిక జనాభా కలిగిన గ్రామాలు, పట్టణాలలో వలంటీర్లను నియమించుకునే వెసులుబాటును కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గానికి మరో 1000 ఇండ్లు అదనంగా కేటాయించాలని గృహనిర్మాణశాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి కోటేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాస్, కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జడ్పీటీసీలు మాద ధనలక్ష్మి నగేశ్, బొప్పని స్వర్ణలత, ఎంపీపీలు బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్, జెల్ల ముత్తిలింగం, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌నాయక్, ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్, సీఐలు రాఘవరావు, రాజశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇబ్బందులు కలుగకుండా చూడాలి

జడ్పీసీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి

మునుగోడు, డిసెంబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం గురువారం నుంచి చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జడ్పీసీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో చౌటుప్పల్ ఆర్డీఓ జగ్నన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌మణి కర్ణన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నకిరేకల్ : ప్రజాపాలన సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు సర్వం సిద్ధం

- ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్లగొండ, డిసెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేసినట్లు ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్పాట్లను నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులు పర్యవేక్షణ చేస్తారని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులో నియమించిన టీమ్‌లు ఈ నెల 28 నుంచి 6 వరకు పర్యటిస్తారని, గ్రామ సభ నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తులు ప్రింట్ చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు, పూరించిన దరఖాస్తులు ప్రత్యేక టీమ్‌లు స్వీకరించి రసీదు ఇస్తారని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు టెంట్‌లు, తాగు నీరు, కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యత నిచ్చి నేరుగా స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తును గ్రామ సభ రోజున స్వీకరించి, ఇంకా ఎవరైనా దరఖాస్తు ఇవ్వనివారు ఉంటే పంచాయతీ కార్యదర్శి, వార్డ్ ఆఫీసర్‌కు జనవరి 6 వరకు అంద చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులో అన్ని వివరాలు పూర్తిగా నింపాలని అన్నారు. రేషన్ కార్డ్ లేని వారు దరఖాస్తులో సూచించాలని అన్నారు. నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజున జిల్లాలో 158 జీపీలు , వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఒక టీమ్ రెండు గ్రామాల్లో పర్యటిస్తుందని, పెద్ద గ్రామ పంచాయతీ ఉంటే రోజు మొత్తం దరఖాస్తులు స్వీకరిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయమై బుధవారం అన్ని నియోజక వర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తులు పూరించడంపై బుధవారం అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. సేకరించిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డాటా ఎంట్రీ చేయనున్నట్లు తెలిపారు.

నకిరేకల్ : సినిమా షూటింగ్‌లో భాగంగా ఇందిరాగాంధీ సెంటర్‌లో ప్రజా కళాకారులతో నిర్వహిస్తున్న సామాజిక గీతం చిత్రీకరణ

నకిరేకల్‌లో సినిమా షూటింగ్ సందడి

నకిరేకల్, డిసెంబర్ 27 : నకిరేకల్ పట్టణంలో బుధవారం 'పోలీస్ వారి హెచ్చరిక' సినిమాకు సంబంధించిన షూటింగ్ జరిగింది. తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్న ఈ సినిమాలోని ఓ పాటను ప్రజా కళాకారులతో పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో చిత్రీకరించారు. ప్రజా గాయకుడు, దర్శకుడు బాబ్జి ఈ సన్నివేశంలో ముఖ్యపాత్ర పోషించారు. అనాథలు, అభాగ్యులను ఎవరూ పట్టించుకోక పోవడం వల్ల వారు సంఘ వ్యతిరేక శక్తుల చేతుల్లో చిక్కుకొని నేరస్తులుగా మారే ప్రమాదం ఉందనే సందేశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు దర్శకుడు బాబ్జి తెలిపారు. షూటింగ్ దాదాపు పూర్తయిందని, త్వరలో చిత్రం విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. షూటింగ్ చూసేందుకు ప్రజలు ఆసక్తి కనబర్చారు.

జిల్లా మత్స్య సహకార సంఘం ఎన్నిక వాయిదా వేయాలి

జిల్లా మత్స్యశాఖ అధికారికి వినతిపత్రం ఇస్తున్న మత్స్య సహకార సంఘం నాయకులు

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 27: ఈ నెల 30న నిర్వహించనున్న జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడి ఎన్నికను వాయిదా వేయాలని కోరుతూ మత్స్య సహకార సంఘాల చైర్మన్లు బుధవారం జిల్లా మత్స్యశాఖ అధికారికి వినతిపత్రం అందించారు. జిల్లాలోని 52 మత్స్య సహకార సొసైటీలకు ఇప్పటి వరకు ఎన్నిక నిర్వహించలేదని, దాంతో వారు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో టీఎంఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బొల్ల వెంకట్, జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు రాశికపు హనుమయ్య, తిరుమలగిరి(సాగర్) చైర్మన్ పిట్టల కృష్ణ, మొసంగి వెంకటేశ్వర్లు, గోపనబోయిన మంగయ్య, చింతకాయల శ్రీను, బద్రి బాలయ్య, చెన్నబోయిన నాగేశ్వర్‌రావు, నాశబోయిన వెంకటయ్య, కోట్ల సైదులు, చాగంటి సత్యం ఉన్నారు.

దేవయ్య కుటుంబానికి ఎమ్మెల్యే సామేల్ పరామర్శ

దేవయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, డిసెంబర్ 27 : మండలంలోని చిత్తలూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎర్ర దేవయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం గ్రామానికి వెళ్లి దేవయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, సర్పంచ్ మామిడికాయల జయమ్మ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, పాదూరి శంకర్‌రెడ్డి, బొమ్మగాని రవి ఉన్నారు.

గురజాలలో ధాన్యం చోరీ

శాలిగౌరారం, డిసెంబర్ 27 : మండలంలోని గురజాల గ్రామానికి చెందిన 10 మంది రైతులు గ్రామ శివారులోని ఐకేపీ కేంద్రంలో పోసిన 60 క్వింటాళ్ల ధాన్యాన్ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు వాహనంతో వచ్చి ధాన్యాన్ని అందులో లోడ్ చేసుకొని వెళ్లినట్లు రైతులు చెబుతున్నారు. చోరీకి గురైన ధాన్యం విలువ రూ. 1.30 లక్షలు ఉంటుందని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు.

దిలావర్‌పూర్‌కు ఆర్టీసీ బస్సులు నడిపించాలి

- ఆర్టీసీ డీఎంకు గ్రామస్తుల వినతి

దామరచర్ల, డిసెంబర్ 27 : మండలంలోని దిలావర్‌పూర్ గ్రామానికి బస్సు సదుపాయం కల్పించాలని గ్రామ ఎంపీటీసీ బెజ్జం సాయి బుధవారం ఆర్టీసీ మిర్యాలగూడ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఆర్టీసీ బస్సులు లేక దిలావర్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తపేటతండా, గోనియాతండా, కేజేఆర్‌కాలనీ, కేతావత్ తండాల ప్రజలు ఆటోలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోలేక పోతున్నారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, డిసెంబరు 27 : జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గొల్లగూడ, పెద్దబండ, అవుట్‌డోర్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన కట్ట రాంరెడ్డి తండ్రి యాదగిరి రెడ్డి, వయసు 45 సంవత్సరములు, వృత్తి: వ్యవసాయం, మరియు కట్ట సుధీర్ రెడ్డి తండ్రి యాదగిరి రెడ్డి, వయసు 40 సంవత్సరములు వృత్తి: వ్యవసాయం నివాసం గ్రామం: సింగారం, మండలం: మునుగోడు, జిల్లా:నల్లగొండ గారు ఇచ్చు ప్రకటన ఏమనగా, మా ఇంటి యొక్క విక్రయ దస్తావేజు నెం.4992/2006, తేది:12-06-2006 ద్వారా సంక్రమించినటువంటి ప్లాట్ యొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులు నెం.3363/1984, తేది:16-07-1984 SRO-Nalgonda గలవి, సింగారం నుండి మునుగోడుకు బైక్ మీద వెల్లుచుండగా మార్గమధ్యలో పోయినవి. ఇట్టి విషయంపై మునుగోడు పోలీస్ స్టేషన్ నందు కంప్లయింట్ చేసినారు. ఇట్టి ఇంటి యొక్క వివరములు ఇంటి నం.4-11-341, సర్వే నెం.681, విస్తీర్ణం 311.00 చదరపు గజములు=260.03 చదరపు మీటర్లు చైతన్యపురి కాలనీ, నల్లగొండ టౌన్, సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: ఇతరుల ప్లాటు, దక్షిణం: జి.సాయన్న గారి ప్లాటు, తూర్పు: ఇతరుల ప్లాటు, పడమర: గంధంవారిగూడ రోడ్, ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లైంట్స్‌కు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన చిరునామాలో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393

నల్లగొండ
తేది:27-12-2023

మహిళా కోలాట బృందానికి విరాళం

దేవరకొండరూరల్ : మండలంలోని పాత్లావత్‌తండాకు చెందిన కోలాట కళాకారులు కోలాటం నేర్చుకునేందుకు వీలుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి బుధవారం రూ.40 వేల విరాళం అందించారు. మహిళలు కోలాటంలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లెనర్సింహ, ధర్మానాయక్, భాస్కర్, రెడ్యా, కోటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకోవాలని వినతి

మునుగోడు, డిసెంబర్ 27 : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమిస్తున్నారని, దీనిని అడ్డుకోవాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్గూరి నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను బుధవారం డీటీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ రోడ్డులోని సర్వే నంబర్ 336,337లో ఉన్న ప్రభుత్వ భూమిని రియల్ వ్యాపారులు ఆక్రమించుకొని ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారని, దానికి అనుమతి ఇవ్వవద్దని సూచించారు. పెద్దవాగును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి హద్దులు గుర్తించి, బఫర్‌జోన్ కూడా తేల్చాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మాజీ జడ్పీటీసీ గోస్కొండ లింగయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, కైలాస్‌గౌడ్, దుబ్బవెంకన్న ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా లక్ష్మణ్

నియామక ఉత్తర్వులు అందుకుంటున్న గన్నెపాక లక్ష్మణ్

నిడమనూరు, డిసెంబర్ 27 : ఎమ్మార్పీఎస్ టీఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నిడమనూరుకు చెందిన గన్నెపాక లక్ష్మణ్ మాదిగ నియమితులయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో సంఘం జిల్లా ఇన్‌చార్జి రామంజి సైదులు లక్ష్మణ్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు ఆదిమల్ల నాగేశ్, పరంగి రంజిత్, బొల్లెంపల్లి వెంకటేశ్వర్లు, తరి వెంకన్న, కురుపాటి వెంకటేశ్వర్లు, రాము, రామడుగు శ్రీను, బాషిపాక రవి పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

చిట్యాల, డిసెంబర్ 27 : సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండలంలోని గుండ్రాంపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకకుడు బొడిగె బక్కశెట్టి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, జిల్లా లక్ష్మయ్య, గీతపనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, జిల్లా యాదయ్య, కేతరాజు అంజయ్య, సీమ అంజయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు.. దరఖాస్తుల స్వీకరణ

- సన్నాహక సమావేశాల్లో అధికారుల వెల్లడి

త్రిపురారం : పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు ఫారాలను అందిస్తున్న ఎంపీపీ

నల్లగొండరూరల్ : అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్

నీలగిరి : మున్సిపాలిటీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

వేములపల్లి, డిసెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు జరిగే గ్రామ సభల్లో వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ పుట్టల సునీత తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గురువారం తిమ్మారెడ్డిగూడెం, ఆమనగల్లు, ఈ నెల 29న మంగాపురం, బుగ్గబావిగూడెం, 30న కామేపల్లి, లక్ష్మీదేవిగూడెం, జనవరి 2న మొల్కపట్నం, ఆమనగల్లు, 3న లక్ష్మీదేవిగూడెం, సల్కునూరు, 4న వేములపల్లి, శెట్టిపాలెం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నిడమనూరు మండలంలో..

నిడమనూరు : మండలంలో గురువారం నుంచి ప్రజా పాలన గ్రామ సభలు ప్రారంభం కానున్నట్లు ఎంపీడీఓ ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న బంటువారిగూడెం, బంకాపురం, ఇండ్లకోటయ్యగూడెం, బొక్కమంతల పహాడ్, 29న మారుపాక, గుంటుకగూడెం, రాజన్నగూడెం, ఎర్రగూడెం, 30న నందికొండ వారిగూడెం, వడ్డెరిగూడెం, సూరేపల్లి, పార్వతీపురం, జనవరి 2న ఊట్కూరు, వెంగన్నగూడెం, ముప్పారం, నిడమనూరు, 3న గుంటిపల్లి, శాఖాపురం, రేగులగడ్డ, వేంపాడ్, 4న వెంకటాపురం, సోమోరిగూడెం, నారమ్మగూడెం, ముకుందాపురం, 5న ఎర్రబెల్లి, వల్లభాపురం, వెనిగండ్ల, తుమ్మడం, మార్లగడ్డ క్యాంపు పంచాయతీల్లో సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అనుముల మండలంలో..

హాలియా : నేటి నుంచి మండలంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తాసీల్దార్ జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న హజారిగూడెం, కొత్తపల్లి, 29న పంటవానికుండ, నాయుడుపాలెం, పంటవానికుంటతండా, 30న చల్మారెడ్డిగూడెం, మధారిగూడెం, కొట్టాల, జనవరి 2 చింతగూడెం, పేరూరు, రామడుగు, 3న కొరివేనుగూడెం, యాచారం, 4న మారేపల్లి, వీర్లగడ్డతండా, 5న అన్నారం, పులిమామిడి, ముక్కమాల, 6న పాలెం,శ్రీనాథపురం, మధ్యాహ్నం తిమ్మాపురం గ్రామాల్లో ప్రజాపాలన సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : ప్రజా పాలనలో భాగంగా నేటి నుంచి మండలంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తాసీల్దార్ దివ్వారెడ్డి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 28న చింతచెట్టు తండా, దంజిలాల్‌తండా, పెండ్లిపాకల, 29న చెన్నారం, గన్యానాయక్‌తండా, జానిగాని తండా, కొత్తబాయి, రమావత్‌తండా, వర్ధమానిగూడెం, 30న చెన్నంనేనిపల్లి, దోనియాల, గుమ్మడవెల్లి, జనవరి 2వ ఆంబోతు తండా, చిన్నఅడిశర్లపల్లి, దేవరోనితండా, గౌరికుంటతండా, కేశ్యాతండా, 3న రామునిగుండ్లతండా, గాజీనగర్, చింతకుంట్ల, 4న కొర్రోనితండా, కొండమల్లేపల్లి, కోల్‌ముంతల్‌పహాడ్, 5న వడ్త్యాతండా, గుడితండా గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

దేవరకొండ మండలంలో..

దేవరకొండ రూరల్ : ప్రజాపాలనలో భాగంగా నేటి నుంచి దఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణశర్మ తెలిపారు. బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ 28న కట్టకొమ్ముతండా, తెలుగుపలి, కర్నాటిపలి, రత్యాతండా, జర్పులతండా, గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : మండలంలో 28న నల్లకుంటబోళ్లు, మల్లారం, భాస్కర్లబాయి, 29న రామచంద్రపురం, పందనపల్లి, పిట్టంపల్లి, 30న ఈదులూరు, అయిటిపాముల, కట్టంగూర్, జనవరి 2న మునుకుంట్ల, పరడ, పందనపల్లి, 3న ముత్యాలమ్మగూడెం, చెర్వుఅన్నారం, దుగినవెల్లి, 4న నారెగూడెం, కల్మెర, కురుమర్తి, 5న పామనుగుండ్ల, గార్లబాయిగూడెం, ఎరసానిగూడెం, ఇస్మాయిపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెళ్ల సునీత తెలిపారు.

నల్లగొండ మండలంలో..

నల్లగొండ రూరల్ : ప్రజాపాలనలో భాగంగా గురువారం ఉదయం మండలంలోని దీపకుంట, కాకులకొండారం, రసూల్‌పురం, మధ్యాహ్నం రాములబండ, అన్నారెడ్డిగూడెం, చెన్నుగూడెం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు డీఆర్డీఏ అడిషనల్ పీడీ నవీన్ కుమార్, ఎంపీడీఓ వై. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీపీ మనిమద్దె సుమన్, ఎంపీఓ జూలకంటి మాధవరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కనగల్ మండలంలో..

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలో గురువారం ఉదయం ఏమిరెడ్డిగూడెం, ఇరుగంటిపల్లి, బుడమర్లపల్లి, మారుతోనిగూడెం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తాసీల్దార్ జ్యోతి. ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి తెలిపారు.

ప్రతి రోజూ ఆరు వార్డులలో సభలు

నీలగిరి : ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారంగా ప్రతిరోజూ ఆరు వార్డుల్లో చొప్పున వార్డు సభలు నిర్వహించేలా నల్లగొండ మున్సిపాలిటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం అధికారులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం నిర్వహించి ఏరాట్లపై సమీక్షించారు. మొదటి రోజు 1,2,3,4,5,6 వార్డులలో, రెండో రోజు 29న 7,8,9,10,11,12 వార్డుల్లో, మూడో రోజు 30న 13,14, 15,16,17,18 వార్డుల్లో జనవరి 2న 19,20,21,22,23,24 వార్డుల్లో, 3న 25,26,27,28,29, 30వార్డుల్లో, జనవరి 4న 31,32,33,34, 35,36 వార్డుల్లో 5న 37,38,39,40,41, 42 వార్డుల్లో, జనవరి 6న 43,44,45,46, 47,48 వార్డుల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PASSPORT LOST
KATTA ANANTHA REDDY S/O KATTA VEERA REDDY, R/o: 7-293/2, Saraswathi nagar, Miryalaguda, Nalgonda, while I travelling from Eedulaguda X Road to My Home, I lost my original Passport E7813662 at M.R.O. OFFICE SURROUNDINGS in Miryalaguda 1 Town Police Limits. If found please Contact: 77309 46687.
NLG-

FLAT FOR SALE
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines. Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 · నల్లగొండ : 9182777635 · దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059